## వెండి నాగ పడిగ బహుకరణ



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి రావివారిపాలెం వాస్తవ్యులు పిడికిటి రాంబాబు మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారికి భక్తితో వెండి నాగ పడిగ 514 గ్రాములు ( విలువ సుమారుగా 44,800/- రూపాయలు ) ఆలయ అధికారులుకి అందజేసా రు.దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## కారు గుర్తుపై ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వండి



**మధిర, కలంకౌంటర్ :** ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపవరం గ్రామం నుండి గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా బట్టి విక్రమార్క గారిని గెలిపించిన మధిర అభివృద్ధి కోసం ఇక్కడ ప్రజల సమస్యల పరిష్కారానికి చేసింది శూన్యమని ఈ ఒక్కసారి కారు గుర్తుపై ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ నే అని మధిర అసెంబ్లీపై కూడా ఎక్కడ ప్రజలందరి సహకారంతో గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికిర్రాల పేటలో సబ్సిడీ శెనగ విత్తనాల పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** మండలంలోని విక్కిరాలపెట రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి వి. రాము రైతులకు గ్రామ వ్యవసాయ సలహా మండలి అధ్వర్యంలో 40శాతం రాయితీతో కాక్ 2 శనగ విత్తనాలను బయోమెట్రిక్ విధానంలో 174 మంది రైతులు నమోదు చేయడం ద్వారా 214 క్వింటాల్ గ్రామంలోకి తెప్పించి ఇవ్వడ జరిగింది అని, అలాగే కందుకూరు మండలానికి మొత్తం కాక్ 2 శనగలు 2965 క్వింటాళ్ల ను 2192 రైతులను నమోదు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలియజేసారు. అలాగే ఖరీఫ్ పంట నమోదు ధృవీకరణ పత్రాలను 73 మంది (ఫీజికల్ అక్నొలెడ్జిమెంట్ రిసీపట్స్ ) రైతులకు పంపిణీ చేశారు.మండల వ్యవసాయాధికారి వి. రాము మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ట్రైకోడర్మా విరిడి 10గ్రాములు కేజీ విత్తనాన్ని కలపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి అని, వ్యవసాయ శాఖ, ద్వారా రైతు భరోసా కేంద్రాలలో అందుబాటు లో వున్నాయని తెలియజేశారు . పై కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గంగవరపు వెంకటరావు , కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కన్వీనర్ మన్నం శ్రీనివాసులు , గ్రామ వ్యవసాయ సహాయకురాలు డి . రోషిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బుక్ ఆథర్స్ గా ప్రకాశం ఫ్యాకల్టీ



**కందుకూరు,కలంకౌంటర్ :** 2023 వ సంవత్సరం బాచ్ విద్యార్థులకు ఫస్టయర్ లో నూతనంగా ప్రవేశపెట్టిన ఒక సబ్జెక్టు బుక్ ను రచయితలుగా తమ అధ్యాపకులు భాగస్వాములై ప్రకాశం ఫ్యాకల్టీ సమర్థతకు తార్కాణంగా నిలిచారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్-మెకానికల్ విభాగాల బేసిక్స్ తో కూడిన బుక్ ను రాయడంలో సివిల్-మెకానికల్ HOD లు డాక్టర్ ఆర్.వి.ఎస్ శర్మ, డాక్టర్ జి.వి.పున్నారావులు పాలుపంచుకున్నట్లు ఆయన వెల్లడించారు. సివిల్, మెకానికల్ బ్రాంచిలతో పాటు కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ (ECE) ఎలక్ట్రికల్ తదితర అన్ని బ్రాంచిలకు ఫస్ట్ యర్ లో ఈ సబ్జెక్టు బేసిక్స్ తో కూడి ఉంటుందని ఆథర్స్ వివరించారు. J.N.T.U రూపొందించిన సిలబస్ తో బేసిక్ సివిల్- మెకానికల్ ఇంజనీరింగ్ బుక్ లో ఆయా అంశాలను పరిపూర్ణంగా వివరించామని వారు పేర్కొన్నారు మరియు ఫ్లిప్ కార్ట్ పబ్లికేషన్ లో కూడా ఈ బుక్ అందుబాటులో ఉంటుందని ఆథర్స్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కాలేజీలకు ఈ బుక్ ను రెఫర్ చేయాలని యూనివర్సిటీ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశామన్నారు. P.H సైంటిఫిక్ ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ వారు తొలుత మోడల్ కాఫీలను ముద్రించారని రామయ్య వెల్లడించారు.

# భక్తులకు మెరుగైన సేవలు..





**మోపిదేవి,కలంకౌంటర్ :** నాగులచవితి పర్వదినం రోజున దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించనున్నట్లు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. మోపిదేవి లో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి నాగులచవితిని పురస్కరించుకుని నాగపుట్టలో పాలు పోయడానికి, స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా చక్రధర్ రావు మాట్లాడుతూ, భక్తులు భారీగా రానుండటంతో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లడ్డు ప్రసాదం భక్తులందరికి అందుబాటులో ఉంచుతామన్నారు. భక్తులకు ఉచితంగా పులిహోర ప్రసాదం అలాగే వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేస్తామన్నారు. క్యూలో ఉన్న భక్తులకు రక్షణగా షామియానాలు వేయటం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించనున్నట్లు చెప్పారు. చిన్న పిల్లలకు పాలు, భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. వృద్దులకు, వికలాంగులకు, చిన్న పిల్లల తల్లులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశామన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, రేపల్లె, అవనిగడ్డ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు నిమిత్తం ఆయా డిపోల అధికారులతో మాట్లాడినట్లు వెల్లడించారు. నాగులచవితి పర్వదినం రోజున ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. శాంతి కల్యాణం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులు తమ వాహనాలను దేవస్థానం సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలుపుకుని సహకరించాలని చక్రధారావ్ గారు భక్తులను కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వైద్య శిబిరం, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో నాగుల చవితి పర్వదినం నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు కావున భక్తులు భక్తి శ్రద్ధలతో నాగపుట్టలో పాలు పోసి, శ్రీ స్వామి, శ్రీ అమ్మ వార్లను దర్శించుకునవల్సినదిగా ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు. చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు

## నవంబరు 23 నుంచి శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం

● వేదికను పరిశీలించిన టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి





**తిరుమల,కలంకౌంటర్ :** హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో నవంబరు 23వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ప్రారంభమవుతుందని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం వేదికను టీటీడీ ఈవో అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, సామాన్య భక్తులు హోమం, యాగం నిర్వహించడం చాలా ఖర్చుతో కూడుకునిందన్నారు. కావున భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అనునిత్యం ఈ హోమం నిర్వహించనున్నట్లు, త్వరలో శాశ్వత హోమ వేదికను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ విశేషహోమంలో పాల్గొనే గృహస్తులకు (ఇద్దరు) టికెట్ ధర రూ.1000గా నిర్ణయించామన్నారు. ప్రతి రోజు 50 టికెట్లు ఆన్‌లైన్‌లో, 50 టికెట్లు ఆఫ్‌లైన్‌లో, వర్చువల్ టికెట్లు ఎంత మందైన కొనుగోలు చేసి పాల్గొనవచ్చని ఈవో వివరించారు. ఈవో వెంట జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, డెప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, డెప్యూటీ ఈవో శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల జనాభాకు 100 ఎంబీబీఎస్ సీట్లు

● ఎన్ఎంసీ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ వి.వానికర్

● వచ్చే ఏడాది మనకు 5 కాలేజీలకు మార్గం సుగమం



**గుంటూరు,కలంకౌంటర్ :** దేశవ్యాప్తంగా 10 లక్షల జనాభాకు 100 ఎంబీబీఎస్ సీట్ల ప్రాతిపదికన కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే నిబంధనను 2025%--%26 విద్యా సంవత్సరం నుంచి అమలుచేస్తామని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) వెల్లడించింది. ఈ మేరకు ఎన్ఎంసీ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ వి.వానికర్ ప్రకటించారు. దీంతో వచ్చే ఏడాది మన రాష్ట్రానికి రావాల్సిన ఐదు వైద్యకళాశాలలకు అనుమతికి మార్గం సుగమమైంది. 10 లక్షల జనాభాకు 100 ఎంబీబీఎస్ సీట్ల ప్రాతిపదికన కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే నిబంధనను 2024%--%25 విద్యాసంవత్సరం నుంచే అమల్లోకి తెస్తున్నట్టు ఈ ఏడాది ఆగస్ట్‌లో ఎన్ఎంసీ ప్రకటించింది. ఈ నిబంధనతో ఏపీతోపాటు దక్షిణాది రాష్ట్రాల్లో కొత్త వైద్యకళాశాలల ఏర్పాటుకు అవకాశంలేని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయడంతోపాటు అన్ని ప్రాంతాలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు చేరువ చేయడం, మన విద్యార్థులకు వైద్యవిద్య అవకాశాలు పెంచడం కోసం సీఎం జగన్ ప్రభుత్వం 17 కొత్త వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 2023%--%24 విద్యాసంవత్సరంలో ఐదు కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి. 2024%--%25లో మరో ఐదు వైద్యకళాశాలల కోసం ఎన్ఎంసీకి దరఖాస్తు చేశారు. తాజా నిబంధనలు అమలు చేస్తామన్న నేపథ్యంలో వీటిపై ఎన్ఎంసీ పునఃసమీక్షించాలని కోరుతూ సీఎం వైఎస్ జగన్‌తోపాటు పలు రాష్ట్రాల సీఎంలు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇటీవల ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిసిన ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఈ నిబంధనలను పునఃపరిశీలించాలని కోరారు. ఈ వినతికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో తాజా నిబంధనలను 2025-26 నుంచి అమలు చేస్తామని ఎన్ఎంసీ ప్రకటించడం గమనార్హం.

## బిఆర్ఎస్ కు పతనం తప్పదు - భట్టి విక్రమార్క



**మధిర,కలంకౌంటర్ :** ఈనెల 30 తర్వాత బిఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని, ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఉండదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మధిర మండలం రామచంద్రపురం, జాలిముడి, మల్లారం, రొంపి మల్లారం, వంగవీడు, కిష్టాపురం, సిరిపురం, వెంకటాపురం, ఆత్కూరు, నక్కలగరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార సభలలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో భూమి పంచారా? ఇండ్లు ఇచ్చారా? ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. పది సంవత్సరాల బడ్జెట్ తాకట్టు పెట్టి తెచ్చిన 5 లక్షల కోట్ల అప్పు బిఆర్ఎస్ పాలకులు దొరలు కలిసి దోపిడీ చేసి ప్రజలను అన్యాయం చేశారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోగా ఇందిరమ్మ ఇండ్ల కార్పొరేషన్ ఎత్తివేసిన దుర్మార్గుడు కేసీఆర్ అని దుయ్యబట్టారు. పేదలకు 10 ఏండ్లుగా జానెడు జాగా ఇంటి స్థలం ఇవ్వని కెసిఆర్ ఈ రాష్ట్రానికి అవసరమా? రాజకీయ పక్షపాతం లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇచ్చిన కాంగ్రెస్ కావాలా ప్రజలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడంతో ఒకే గదిలో రెండు మూడు కుటుంబాలు దుస్థితి నెలకొన్నది అన్నారు. తెలంగాణ తెచ్చుకుంది ఎవరికోసం ప్రజల కోసమా? దొరల కోసమా? పది ఏండ్ల సంపద ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రజల సంపద ప్రజలకు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రకటించి ప్రజలకు హామీ పత్రాలపై సంతకాలు పెట్టి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని గ్యారెంటీ తాము ఇస్తున్నామని, బిఆర్ఎస్ పాలకులు మాలాగా ప్రజలకు గ్యారెంటీలు ఇచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్లు పొందడానికి సీఎం కేసీఆర్ లాగా తాము గాలి కబుర్లు చెప్పమని, కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని వివరించారు. ప్రజల సంపదను బిఆర్ఎస్ పాలకులు, దొరలు కలిసి పందికొక్కుల్లా పంచుకు తిన్నారని, ప్రజల సంపదను దోపిడీ చేసిన బిఆర్ఎస్ ను వదిలించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సిద్ధమయ్యారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వేవ్ ప్రభంజనంలా వీస్తున్నదని, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఫామ్ హౌస్ లో పడుకున్న సీఎం కేసీఆర్ పాలనకు ప్రజలు చరమ గీతం 15 రోజుల్లో పాడుతారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామచంద్రపురం మల్లారం జాలిమూడి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు చేస్తున్నా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

● ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి



**గుంటూరు,కలంకౌంటర్ :** కేంద్రం పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాయం చేస్తోందని, సీఎం జగన్ అప్పులు చేస్తున్నా రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగడంలేదని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం ఆమె గుంటూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్జీ రంగా వర్సిటీ లో పనులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వర్సిటీ భవనాలకు, పరిశోధనలకు కేంద్రం నిధులు ఇచ్చిందని, అయినా ఎన్జీ రంగా వర్సిటీలో ఆశించిన స్థాయిలో పనులు జరగటం లేదన్నారు. ఎయిమ్స్‌కు కనీసం నీటి వసతి కూడా కల్పించలేదని, యడ్లపాడు స్పైస్ పార్కు అభివృద్ధి ఆగిపోయిందని పురందేశ్వరి విమర్శించారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో సాయం చేస్తోందని, అయినప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగడం లేదని విమర్శించారు.

## పేదవారి ఆకలి తీరుస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్

**కందుకూరు,కలంకౌంటర్ :** "ఆకలికి అందరూ బంధువులే" అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం దాతల సహాయంతో పేదవారికోసం కందుకూరులో గుడిసెలలో నిస్సహాయులైన వృద్ధులను గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించడం జరిగింది.ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ ,షంషూద్దీన్, పాల్గొన్నారు.

## తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం



**గన్నవరం,కలంకౌంటర్ :** గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి రమేశ్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం గన్నవరం మండలం దావాజి గూడెం ఎస్ వి ఆర్ కళ్యాణ మండపం లో నిర్వహించారు.. ఈ సమావేశానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాబోయే కాలంలో టిడిపి-జనసేన కలిసి చేయ-ంబోయే కార్యక్రమాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ నాయకులు, జిల్లా నాయకులు ,నాలుగు మండలాల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు ,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ కందుకూరు డిపో వారి అరుణాచలయాత్ర స్పెషల్



**కందుకూరు,కలంకౌంటర్ :** తేదీ.25/11/2023 సాయంత్రం 8 గంటలకు కందుకూరు నుండి అరుణాచలమునకు ప్రత్యేక బస్సులు బయలుదేరును అని ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్ పర్సన్ బత్తుల సుప్రజా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అరుణాచల యాత్ర నందు 26/11/2023 తేదీన అరుణాచలం చేరి లిఅరుణాచలేశ్వరుని దర్శనములి మరియు కృతికా నక్షత్రం సందర్భంగా సాయంత్రం లిమహా ద్వీప దర్శనములి తదనంతరం పౌర్ణమి సాయంత్రం తిథి సందర్భంగా లిఅరుణాచల గిరి ప్రదర్శనలి చేయవచ్చును. తేది.27/11/2023 కార్తీక పౌర్ణమి ఉదయం తిథి మరియు కార్తీక సోమవారం సందర్భంగా లిమహాబలిపురంలి , లిముక్తేశ్వరంలి , లిసూళ్లూరుపేట లిచెంగాలమ్మ గుడిలి మొదలగు పుణ్యక్షేత్రముల దర్శనము మరియు సముద్ర స్నానము చేసుకొనవచ్చును. ఈ యాత్ర 2 రోజులు టికెట్ ఒకరికి భోజనంతో కలుపుకొని 2700/- మాత్రమే. ఈ సదవకాశాన్ని చుట్టుపక్కన ఉన్న మండలాల ప్రజలు వినియోగించుకోవాలని, రవాణా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని బత్తుల. సుప్రజా రెడ్డి , ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్, నెల్లూరు జోన్ వారు భక్తులకు విజ్ఞప్తి చేసినారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు లిడిపో మేనేజర్, కందుకూరు 9959225698, మార్కెటింగ్ కో ఆర్డినేటర్ 7382889870

# ఉద్యమ స్ఫూర్తితో ముందడుగు : ఆడారి కిషోర్ కుమార్ కు అచ్చెన్నాయుడు ప్రోత్సాహం

- "డెమోక్రసీ ఇన్ డేంజర్" పేరిట రూపొందించిన గోడ పత్రాన్ని ఆవిష్కరించిన అచ్చెన్నాయుడు
- అన్ని జిల్లాలకు సేవ్ డెమోక్రసీ సదస్సుల విస్తరణ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు



**విజయవాడ, కలంకౌంటర్ :** సేవ్ డెమోక్రసీ పేరిట తెలుగు దేశం పార్టీ యువ నేత ఆడారి కిషోర్ కుమార్ కల్గిస్తున్న ఉద్యమ స్ఫూర్తిని మరింత వేగవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. గురువారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆడారి కిషోర్ కుమార్ చేపట్టిన ఉద్యమం ద్వారా ఎందరో యువ నాయకులు, కార్యకర్తలు స్ఫూర్తి పొందుతున్నారన్నారు. గ్రామ స్థాయి లో యువత మంచి అవగాహనతో ఉన్నారని, వారికి ఒక మార్గ నిర్దేశం అవసరం అన్నారు. కిషోర్ సామాన్య కార్యకర్తగా గల్లీ నుంచి ఢిల్లీ వం-కూ ఎన్నో సాహసోపేత ఉద్యమాలు చేశారన్నారు. రానున్న కాలంలో టీడీపీ క్యాడర్ మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఆడారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఆడారి కిషోర్ కు మార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యం కల్గించేందుకు మిషన్ కర్షక దేవో భవ ప్రాజెక్ట్ ద్వారా రైతులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను సమాజానికి వివరిస్తున్నామని తెలిపారు. రైతుల పట్ల సమాజం భాధ్యతను గుర్తు చేస్తున్నామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై వినూత్నంగా విమానయానంలో నిరసన తెలిపామని కిషోర్ పేర్కొన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహిస్తూ, అన్ని పార్టీల వారిని, విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నా నన్నారు. త్వరలో నర్సీపట్నంలో సేవ్ డెమోక్రసీ పేరిట డెమోక్రసీ ఇన్ డేంజర్ రౌండ్ టేబుల్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా "డెమోక్రసీ ఇన్ డేంజర్" పేరిట రూపొందించిన గోడ పత్రాన్ని అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, ఆలూరి రాజేష్, తెలుగు యువత రాష్ట్ర అదికార ప్రతినిది బండారు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ డెల్టా రైతన్నల కష్టాలు నాకు తెలుసు వారికి వెన్నుదన్నుగా ఉంటా

- పేదలు, మధ్యతరగతిపై అర్థికభారం పడకూడదని కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేపట్టా
- దివంగత రాజశేఖర్ రెడ్డి గారు వల్లే కృష్ణ డెల్టా రైతులు సుభిక్షంగా వున్నారు : ఎంపీ బాలశౌరి






**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పేద, మధ్య తరగతి ప్రజలు శుభకార్యా లు చేసుకునే క్రమంలో వారిపై ఆర్థిక ఇబ్బందులు పడకూడదని కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టానని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. పామర్రు నియోజకవర్గం తోట్ల వల్లూరు మండలం చాగంటిపాడు గ్రామంలో రూ.65 లక్షలతో నిర్మించనున్న కమ్యునిటీ హాల్‌కు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్టీపీసీ వారి చేయూతతో ఈ కమ్యూనిటీ హాళ్ళను నిర్మించటానికి అవసర మైన నిధులు తీసుకొస్తున్నానని, వీరితో తనకున్న స్నేహభావాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ లోని తోటి ఎంపీల కంటే అత్యధికమైన సీ ఎస్ ఆర్ తీసుకురావడంలో మొదటివరుసలో ఉన్నందుకు గర్వంగా ఉందని ఎంపీ తెలిపారు. 65 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల ఈరోజుల్లో సాధ్యం కాని పని, అయినా ప్రజల ఇబ్బందులను గుర్తించి, పేద మధ్యతరగతివారు తమ ఇళ్లలో జరిగే శుభకార్యాలు చేసుకునేందుకు అప్పులపాలు కాకుండా ఈ కమ్యూనిటీ హాళ్ల నిర్మిస్తున్నాము అని ఈ పని చేయడం వలన కలిగే సంతృప్తి మాటలలో తెలుపలేము అని పేర్కొన్నారు. ఇప్పటికి ఎన్ టి పి ఎస్ సంస్థ ద్వారా 4 కోట్ల రూపాయలు సీ ఎస్ ఆర్ ఫండ్స్ తీసుకొనిరావడం జరిగిందని, ఈ నిధులతో అవనిగడ్డ లో 4, పెడన గుడివాడ, పామర్రు నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామన్నారు.

**మరువలేని మహానేత వై యస్ రాజశేఖర రెడ్డి..** 2004 వ సంవత్సరంలో తనకు బీఫార్మ్ ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. అయన ముఖ్యమంత్రి గా రైతన్నలకు ఎంతో లబ్ధి చేకూర్చారని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, 11 వేల కోట్లు రుణమాఫీని ఆ రోజుల్లోనే చేశారు అని గుర్తు చేశారు. తాను తలంచి నిర్మించి మరియు నిర్మాణంలో ఉన్న పులిచింతల, పోలవరం లేకపోతే కృష్ణా డెల్టా ఎప్పుడో ఎండిపోయి బీడు భూమిగా మారిపోయేదని పేర్కొన్నారు. పులిచింతల నిర్మించడం ద్వారా 35 నుండి 40 టి ఎంసీల నీటిని అక్కడ నిలుపుదల చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నేడు మన సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా తన తండ్రి కంటే ఒక అడుగు ముందుకు వేసి రైతులకు మరింత లబ్ధి చేకూరుస్తున్నారు అన్నారు. రైతు భరోసాకేంద్రాలు నిర్మించడం, రైతు రుణమాఫి, ఈ క్రాప్ వంటి కార్యక్రమాలతో రైతన్నలకు వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. కృష్ణా డెల్టాలో ఉన్న గుర్రపుడెక్క సమస్యను అత్యంత త్వరగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాం అని దానికొరకు 15 కోట్లు వెచ్చించి ఆ పనులు జరిగేలా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసాం అని తెలియచేసారు.

**బ్యాంకు లోన్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి..** మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో బ్యాంకు లోన్ మేళాలు విరివిగా ఏర్పాటు చేస్తున్నామని ఈ లోన్ మేళాలను సద్వినియోగం చేసుకో వాలని ఎంపీ బాలశౌరి సూచించారు. బ్యాంకుల నుంచి రుణం పొందడం పౌరుడిగా ప్రతి ఒక్కరి హక్కు అని ఎంపీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద రాయితీతో బ్యాంకులు రుణాలు ఇస్తుందని ఎంపీ గుర్తు చేశారు. కౌలు రైతులు బ్యాంకు రుణంపొందంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయి అని ఇకపై బ్యాంకు నుండి ఋణం పొందడంలో ఎటువంటి సమస్యలు వచ్చినా మీ పార్లమెంట్ సభ్యుడిగా నేను వున్నాను. నన్ను సంప్రదిస్తే ఆ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆసక్తి కలిగిన మహిళలు ముందుకు రావాలి అని ఇదొక ఉపాధి మార్గాన్ని ఎంచుకుంటే ఎంపీ గా వారికి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు.

# పార్టీ జండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు


- పేదల అబివృద్దే ప్రభుత్వ ధ్యేయం:మండల ఉపాధ్యక్షుడు రామ రాజు



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** పేదల అబివృద్దే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నాం అని మండల ఉపాధ్యక్షులు రామ రాజు అన్నారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో గురువారం రాష్ట్రానికి జగనన్న మరల ముఖ్యమంత్రి గా ఎందుకు కావాలి అనే కార్యక్రమం మండల కన్వీనర్ లీలా శ్రీనివాస రెడ్డి అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు రామరాజు మొదట పంచాయితీ కార్యాలయ సమీపంలో పార్టీ జండా ఆవిష్కరించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందిన సంక్షేమాన్ని తెలియజేసారు. నవరత్నాల పథకాల అమలు నూరు శాతం అమలు పరిచే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు.మ్యానిఫెస్టో ని ప్రతి ఒక్క నాయకుడు మాత గ్రంధాలుగా భవిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు.రాబోవురోజుల్లో జగన్మోహన్ రెడ్డి ని మరల మ-ఖ్యమంత్రి గా చేస్తే ప్రతి పేదవాడి కల సాకారం అవుతుంది అన్నారు. పేదవాడి సొంతింటి కల నిజం చేయటం ఒక్క వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యం అయ్యింది అన్నారు. కోట్ల రూపాయలు ప్రజా అవసరానికి గ్రామ అబివృద్ధికి మంజూరు చేసినఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుంది అన్నారు. బాపట్ల జిల్లా సాధనలో బాపట్ల అబివృద్ధి లో ఇప్పటి వరకు మనం చూడని అబివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది అన్నారు. అబివృద్ధికి సాక్ష్యం బాపట్ల అనేది ఒక మచ్చు తునక అన్నారు. రాబోవు రోజుల్లో వైసీపీ ని ప్రజలు ఆదరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కృపానందం,దేవేంద్ర రాజు, మండే విజయ్, గంగరాజు,సర్పంచ్ కుంతం అనుషా ప్రసన్న, సీతయ్య, రాజేష్, వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్తు

- 28వ డివిజన్ 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు






**విజయవాడ, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 28 వ డివిజన్ లక్ష్మీనగర్లోని 203 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ డివిజన్ ఇంఛార్జి కనపర్తి కొండాతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత నెహ్రూ బొమ్మ సెంటర్ దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పేద వర్గాలకు ఈ ప్రభుత్వం చేసిన మేలును తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ దోపిడీ పాలనకు, సీఎం జగన్ పారదర్శక పాలనకు వ్యత్యాసాన్ని వివరించారు. చంద్రబాబు హయాంలో ప్రజాధనమంతా తెలుగుదేశం పార్టీ నేతలు, జన్మభూమి కమిటీల జేబుల్లోకి వెళ్లిపోయాయని విమర్శించారు. కానీ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలనలో కుల, మత, వర్గ, పార్టీ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుండటం గర్వంగా ఉందన్నారు. 203 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో 1,513 మందికి 4 కోట్ల 88 లక్షల 6 వేల 881 రూపాయలు డిబీటీ ద్వారా లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే నాన్ డీబీటీ ద్వారా 631 మందికి 2 కోట్ల 22 లక్షల 91 వేల 771 రూపాయలు.. మొత్తంగా 2,144 మందికి రూ. 7.10 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, నాయకులు టి. మురళీకృష్ణంరాజు, కమ్మిలి రత్న, కగ్గా పాండు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

# మీ కుటుంబానికి మేలు జరిగితేనే నాకు మద్దతు ఇవ్వాలన్న ఏకైక నాయకుడు జగనన్న ముప్పవరపు కిషోర్

**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో భాగంగా గురువారం కందుకూరు అర్బన్ పరిధిలోని సచివాలయం 11లో జరిగిన సభలో మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమానికి జగనన్న పెద్దపీట వేశారు అని అర్హులైన అందరికీ ఇది అందాలని అన్నారు. జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు సామాజిక న్యాయం అమలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మీ కుటుంబానికి మేలు జరిగితేనే నాకు మద్దతు ఇవ్వాలని అడిగిన ఏకైక నాయకుడు జగనన్న అని అన్నారు పేదరికం పోయి సమ సమాజ స్థాపన కోసం తిరిగి జగనన్న ఎన్నుకోవాలి అని అన్నారు శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి ముందు చూపుతో నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు కందుకూరు పట్టణంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి ఎమ్మెల్యే మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో మంచి జరుగుతుంది అని అన్నారు. తిరిగి మరలా వీరి ఇరువురి ని ఆశీర్వదించాలని కోరారు. అడ్మిన్ సెక్రటరీ పావని మాట్లాడుతూ సచివాలయం పరిధిలో అమలు చేస్తున్న ప్రతి పథకం పారదర్శకంగా అందిస్తున్నాము అని అన్నారు అర్హులై పథకాలు అందిన వారు వుంటే సచివాలయం సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ముందుగా సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలు అమలు ద్వారా చేకూరిన లబ్దిని ప్రదర్శించే డిస్ప్లే బోర్డు ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పడమటి మంగళి పాలెం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. క్లస్టర్ 9 పరిధిలోని గృహాలను సందర్శించి



లబ్దిదారులకు అందిన సంక్షేమాని వివరించి చెప్పారు ఈకార్యక్రమంలో జిల్లా బి సి సెల్ అధ్యక్షుడు జాజుల కోటేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పక్రుద్దీన్ ఆలీ అహ్మద్ జనార్దన స్వామి ఆలయం ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం నాయిబ్రాహ్మన సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి గేరామనోహర్ రేణమాల అయ్యన్న షేక్ హమీద్ పబ్బిశెట్టిశివ మురారి శెట్టి శ్రీకాంత్ షేక్ మహబూబ్ బాషా నగళ్ళ నారయ్య ద్రోణాదుల ఈశ్వరరావు ఆలూరి సుందరరావు నాదెళ్ళ బ్రహ్మయ్య షేక్ అజీజ్ షేక్ రహీం డి.ఆదిలక్ష్మి కామాక్షి ఖాదర్ భాషా ద్రోణాదుల రమణయ్య శివకృష్ణ యాదవ్ సచివాలయం కన్వీనర్లు బల్లిపల్లి మాల్యాద్రి నాగసూరిశ్రీనివాసులు మంచికలపాటి సుబ్బారావు వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు

# కుష్ఠు, మరియు బోద కాలు రోగులకు ఉచితంగా పాదరక్షలు



**తిరువూరు,కలంకౌంటర్ :** కుష్ఠు, మరియు బోద కాలు రోగులకు ఉచితంగా పాదరక్షలు అందజేసిన ఆంధ్రప్రదేశ్ లిడ్ కాప్ డైరెక్టర్ తిరువూరు వైసీపీ మహిళా నాయకురాలు డా కోనేరు సత్య ప్రియ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం ఊటుకూరు ప్రభుత్వ వైద్య శాల నందు లెప్రా సొసైటీ వారిచే బోదకాలు మరియు కుష్ఠు వ్యాధి స్వీయ సంరక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ లిడ్ కాప్ డైరెక్టర్ డా కోనేరు సత్య ప్రియ ముఖ్య అతిథి గా విచ్చేసి స్వీయ సంరక్షణ పద్ధతి పై రోగులకు శిక్షణ ఇచ్చి వారు ఇంటి దగ్గర తగు జాగ్రత్తలు పాటించే విధంగా సలహాలు సూచనలు తెలియజేసి రోగులకు ఉచితంగా పాదరక్షలు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య పరం గా రోగులకు ఉపయోగ పడే కార్యక్రమాలకు తానెప్పుడు ముందు ఉండి రోగులకు సేవ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఊటుకూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ శశికళ తిరువూరు మండల ఔట్ రీచ్ వర్కర్ చంద్రశేఖర్, ఫిజియోథెరపిస్ట్ రామ బ్రహ్మం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చోరగుడి సుధీర్ బాబు, సందీప్, మేకల సునీల్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ అధికారుల సలహాతో రైతులు మంచి దిగుబడిని సాధించండి - ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి

**కందుకూరు,కలంకౌంటర్ :** వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు తీసుకొని పంటలు దిగుబడిన సాధించాలని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. గురువారం కందుకూరి వ్యవసాయ మార్కెట్ నందు జరిగిన నియోజకవర్గస్థాయి ధరల స్థిరీకరణ సమావేశానికి శాసనసభ్యులు, వ్యవసాయ మార్కెట్ గౌరవ ఛైర్మన్ మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులు రైతులకు పంటల విషయాల్లో తగు సూచనలు సలహాలు అందజేశారు. సి టి ఆర్ ఐ కెవికె హెడ్ ప్రసాద్ రైతులు పండిస్తున్న వివిధ పంటలపై రైతులకు అవగాహన అయ్యేవిధం గా తగు సూచనలు సలహాలు అందజేశారు. పంటలకు సంబంధించిన సూచనలు సలహాల కోసం తనను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు పాటించి మంచి దిగుబడును సాధించాలని రైతులకు సూచించారు.

## గంపలగూడెంలో రూ.1.74కోట్ల తో నిర్మించిన కేడీసీసీ బ్యాంకు నూతన భవన సముదాయం ప్రారంభం.



**గంపలగూడెం (ఎన్ టీ ఆర్ జిల్లా ),కలంకౌంటర్ :** ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం కుమ్మర బజారులో తగిన సౌకర్యాలతో నిర్మించిన కేడిసిసి బ్యాంక్ నూతన సముదాయాన్ని బ్యాంకు జిల్లా ఛైర్మన్ తాతినేని పద్మావతి, తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధిలు ప్రారంభించారు. రూ. 84 లక్షలతో బ్యాంకు నిర్మాణానికి అవసరమైన 15 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేసి ఆ స్థలంలో ఒక అంతస్తు భవనం రూ.1.74 కోట్లతో నిర్మించారు. పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు వైఎస్సార్ సీపీ నాయకులు, సొసైటీల ఛైర్మన్లు, సీఈవోలు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం







**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం జనసేన పార్టీ నాయకుల నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం కందుకూరులో గురువారం జరిగింది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పులి మల్లికార్జున రావు, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం ఆధ్వర్యంలో ఇరు పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భవిష్యత్తులో ఇరు పార్టీలు కలిసి రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, అదేవిధంగా కందుకూరులో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని ఆయన అన్నారు. జనసేన ఇన్చార్జి పులి మల్లికార్జున మాట్లాడుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మిగతా విషయాలను పక్కనపెట్టి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు జనసేన కార్యకర్తలు నాయకులు పని చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన పార్టీ ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న వెలంపల్లి





**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో 34,37, 38 డివిజన్లలో గురువారం నాడు జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సచివాలయంలో అమర్చిన పేదలకు చేకురిన లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించి సచివాలయం పరిదిలో ఏర్పాటు చేసిన జండా దిమ్మను ఆవిష్కరించారు అనంతరం స్థానిక పెద్దలతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న చేసిన మంచిని ప్రజలకు తెలిపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.గతంలో చంద్రబాబు ఇచ్చిన 600 హామీలలో 60 హామీలు కూడా అమలు చెయ్యలేదన్నారు.నేడు జగనన్న ఇచ్చిన హామీలు అన్ని అమలు చేశారని కొనియాడారు.సచివాలయం వ్యవస్త ద్వారా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని కొనియాడారు.సచివాలయం వ్యవస్త ద్వారా అవినీతి రహిత పాలన చేస్తున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశిల రాజ్ కుమార్,37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ,షేక్ రహమతున్నిసా,మనోజ్ కొఠారి,తనుబుద్ధి చంద్ర శేకర్ రెడ్డి,యశోధర్,కేసరి కృష్ణారెడ్డి,గ్రంది బుజ్జి,మాబు,వంశీ జిలానీ,బోమ్మ మధు,కల్వకోల్లు దుర్గారావు,అతిక్ పార్టీ నాయకులూ కార్యకర్తలు అభిమానులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీవారిని దర్శించుకున్న దేవకి







**తిరుమల, కలంకౌంటర్ :** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని గురువారం దేవాదాయ శాఖ చీఫ్ సెక్రటరీ కరికాళ వలివన్, టీటీడీ పాలక మండల సుబ్బరాజు, దేవినేని అవినాష్ తో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవాదాయ శాఖ చీఫ్ సెక్రటరీ కరికాళ వలివన్ తో కలసి స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి అనుగ్రహం అందరి పై ఉండాలని దేవకి ఆకాంక్షించారు.



# జనసేన తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఆత్మీయ కలయిక!!!

- కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకులు దిశ నిర్దేశం!!!
- రాబోయే ఎన్నికల జనసేన తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలి - కొల్లు, బండి!!!





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం గురువారం మచిలీపట్నం ఆర్. కె .ప్యారడైస్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ గతంలో వేరువేరుగా పోటీ చేయటం వల్లే అధికారం కోల్పోయామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని మళ్లీ మన రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే జనసేన, తెలుగుదేశం పార్టీ కలిసి పోటీ చేసి అధికారంలోకి వచ్చి ప్రజా సమస్యలలు లేకుండా ఆంధ్ర రాష్ట్రనీ అభివృద్ధి చేయాలన్నారు. బందరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో పొలాలకు నీరు లేకుండా ఎండిపోవడం జరుగుతుందని ప్రస్తుతం నాయకులకు ఎంత మొరపెట్టుకున్నా రైతుల పై జాలి చూపడం లేదన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన సెంటు భూమి ఇళ్ళ పట్టాలు నామం మాత్రమేనని అన్నారు. అధికార పార్టీ ప్రజలను వివిధ ప్రవలోభాలు గురిచేసి అధికార నిలుపుకోవాలి అని చూస్తున్నారు అని అన్నారు. జనసేన ,తెలుగుదేశం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మచిలీపట్నం నియోజవర్గం జనసేన తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని కొల్లు కార్యకర్తలలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లంకిశెట్టి బాలాజీ,గడ్డం రాజు, గళ్ళ తిమోతి. తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకల జగన్నాథరావు బులయ్య, ఆ వార్డులో మెయిన్ గా మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, వంకా వెంకటేశ్వరరావు, గోపు. సత్యనారాయణ, పి వి ఫణి కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరిన వాణివెంకట్ దంపతులు



**గుంటూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరిన గుంటూరుకు చెందిన ఆర్యవైశ్య నాయకురాలు, సామాజిక సేవకురాలు త్రిపురమల్లు వాణివెంకట్ దంపతులు. గురువారం గుంటూరులో జరిగిన ఒక కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బిజెపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణివెంకట్ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరడం ఎంతో సంతోషంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నానని ఆమె అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలో తాను భాగస్వామ్యం అవుతున్నందుకు ఎంతో గర్వపడుతున్నానని ఆమె అన్నారు. బిజెపి పార్టీ పటిష్టత కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా ప్రెసిడెంట్ నాగమల్లేశ్వరి, మాజీమంత్రి శనక్కాయల అరుణ బిజెపి పార్టీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.









Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com